జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 29, మార్చి, 2026 11 పేజీలు

## వాసవి హైస్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




కొడిమ్యాల, మార్చి 28,(ప్రజాజ్యోతి): మండలంలోని నాచుపల్లి వాసవి హైస్కూల్లో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం డిజిటల్ లైట్ల వెలుగులతో కాంతివంతంగా మారగా, భారీ సెట్టింగులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.పాఠశాల కరస్పాండెంట్ బొడ్డ సతీష్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమని అన్నారు. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోండి

- ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించండిలి
- కోటి ఇండ్లల్లో సోలార్ వ్యవస్థ ఏర్పాటే మోదీ సర్కార్ లక్ష్యం
- సోలార్ ప్యానెల్ పై సబ్సిడీతోపాటు 80 శాతం లోన్
- విద్యుత్ కొనే స్థాయి నుండి అమ్మే స్థాయికి రావాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్





కరీంనగర్ బ్యూరో, మార్చి 28( ప్రజాజ్యోతి ) రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులు తమ ఇండ్లపై సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేసుకుని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కోటి ఇండ్లలో సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేయడం కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు తన నివాసంలో సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకున్న మంత్రి, శనివారం టీజీరెడ్కో అధికారులతో కలిసి దాని పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా 'ప్రధానమంత్రి సూర్యఘర్ -- ముఫ్త్ బిజిలీ యోజన'పై అవగాహన కరపత్రాలను విడుదల చేశారు.ఈ పథకం కింద దేశవ్యాప్తంగా కోటి ఇండ్లపై సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేసి, ఒక్కో కుటుంబానికి నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలనే లక్ష్యంతో రూ.75 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 5 నుంచి 7 వేల కుటుంబాలు లబ్ధి పొందేలా నిధులు కేటాయించామని పేర్కొన్నారు.

8లో..

## అట్టహాసంగా రాములోరి పట్టాభిషేకం

- నయనానందంతో తిలకించిన భక్తులు
- స్వామి వారికి స్వర్ణ కిరీటం స్వర్ణ పుష్పాల అలంకార
- శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శారె పూలు అందజేత

8లో..



ఇల్లందకుంట, మార్చి28 ( ప్రజాజ్యోతి ): ఇల్లందకుంట లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. వేలాది మంది భక్తుల సమక్షంలో వేద మంత్రోచ్చారణలు, జయ జయధ్వానాలు మార్మోగుతుండగా ఆలయ అర్చకులు పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా వైభవంగా నిర్వహించారు.. పరిపాలనా దక్షతతో సుభిక్ష రాజ్యాన్ని నెలకొల్పిన రాఘవోత్తముడిని భక్తజనం కొనియాడే ఉత్సవం ఆద్యంతం అట్టహాసంగా జరిగింది. . ఆలయ అర్చకులు శేషం వంశీధరచార్యులు స్వామివారిని ప్రత్యేక పట్టు వస్త్రాల చే, పూల మాలలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వర్ణ కిరీటం స్వామివారికి తిరుటంగా ధరింప చేశారు అనంతరం స్వర్ణ పుష్పాలచే అభిషేకం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు. తిలకుడు, దశరథ నందనుడు, శ్రీరామ మహాపట్టాభిషేక వేడుకతో ఇల్లందకుంట దివ్యక్షేత్రం పులకించింది.

## విలేఖరి కుటుంబాన్ని పరామర్శించిన. ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి



9లో..

కాల్వ శ్రీరాంపూర్ మార్చి 28 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మొట్లపల్లి గ్రామానికి చెందిన .విలేఖరి జిలకర రమేష్ .తండ్రి జీలకర లింగయ్య .ఇటీవల మృతి చెందాడు మృతుడి కుటుంబాన్ని .ఎంపీడీవో కలికోట .రామ్మోహన చారి. శనివారం రోజున పరామర్శించి.సంతాపం వెలబుచ్చారు. ఈయన వెంట సూపర్డెంట్ ...శ్రీధర్ .సీనియర్ అసిస్టెంట్ రంగు రవి. గ్రామపంచాయతీ కార్యదర్శులు. సందీప్. మహేందర్ రెడ్డి .తదితరులు ఉన్నారు.ఆ12:15ఘ.ం, 29/3/2026ఐ ఖతబు: బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్సీ ఎల్. రమణ -- రాయికల్ మండలంలో పరామర్శలు, ఆర్థిక సాయం

# డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

- హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలి
- సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాల్ని నడపొద్దు
- డ్రైవర్లకు పలు సూచనలు చేసిన సీపీ గౌస్ అలం



గంగాధర మార్చ్ 28:(ప్రజా జ్యోతి) గంగాధర మండలం మధుర నగర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శనివారం పోలీస్ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం పేరిట ఆటో, కార్, లారీ మరియు ఇతర డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలను ఎక్కువగా హెల్మెట్ దరించని వారే చనిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాల్ని నడపొద్దు అని వాహనదారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏసిపి విజయ్ కుమార్, సీఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ లు బి. వంశీ కృష్ణ, నరేష్ రెడ్డి, రాజు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, రజినీ, గంగాధర తహశీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో డి. రాము, సర్పంచ్లు వేముల భాస్కర్, ముద్దం నగేష్, మల్యాల వినయ్ సాగర్, రెండ్ల శ్రీనివాస్, దూలం కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినెల రెండు మెడికల్ బోర్డులు నిర్వహించాలి

**- బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్**

**రామగిరి, మార్చి 28 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎస్.అండ్.పిసి డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టి, మెడికల్ బోర్డు ద్వారా వారసత్వ ఉద్యోగాలను కొనసాగించాలని యాజమాన్యానికి వినతిపత్రం సమర్పించారు. సంఘ గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ కేంద్ర కమిటీ నాయకుడు ఈసంపల్లి రమేష్ మాట్లాడుతూ, అనారోగ్యంతో విధులు నిర్వర్తించలేకపోతున్న కార్మికులకు మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వల్ల జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే ప్రతినెల రెండు మెడికల్ బోర్డులు నిర్వహించి అన్‌ఫిట్ అయిన కార్మికుల వారసులకు ఆలస్యం లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జూలై, నవంబర్‌లో అన్‌ఫిట్ కాలేకపోయిన కార్మికులకు మళ్లీ బోర్డు నిర్వహించాలని, విజిలెన్స్, మారుపేర్ల సమస్యలను పరిష్కరించాలని, ఏడాదిగా ఎదురుచూస్తున్న 2 వేలకుపైగా కార్మికులకు న్యాయం చేయాలని కోరారు; ఈ కార్యక్రమంలో దేవరకొండ తిరుపతి, బోట్ల శివశంకర్, కొత్తపల్లి సదానందం, కనిగంటి రాజేశం, పోతరాజు శ్రీనివాస్, షేర్ల కుమార్, దుబాసి శ్రీనివాస్, కె. చంద్రశేఖర్ తదితరులతో పాటు పెండ్రి రాజగోపాల్, కజ్జం శ్రీనివాస్, రంగు శెట్టి తిరుపతి, పడాల బుచ్చయ్య పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి బండిని కలిసిన మొగిలిపాలెం డాక్టర్

**తిమ్మాపూర్ మార్చి 28 ( ప్రజాజ్యోతి )**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన డా.సముద్రాల శ్రీనివాస్ కేంద్ర సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ ను మొదటిసారి కలిసి శ్రీరామ నవమి సందర్భంగా పూల బొకే అందించి శు భాకాంక్షలు తెలిపినట్లుశనివారం నాటి ప్రకటన లో పేర్కొన్నారు.ఎంఎస్ ఆర్థోపెడిక్ సర్జన్ గా సిద్ధిపేట జిల్లా కేంద్రం లో ప్రజలకు వైద్య సేవలుఅందిస్తున్నట్లు తెలిపారు.బీజేపీ నాయకులు మేయర్ కొలకాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాం కిరణ్ లతో కలిసి మహాశక్తి ఆలయం లో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నట్లు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే పార్టీ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటానని కేంద్ర మంత్రి తో పేర్కొన్నట్లు తెలిపారు.మొగిలిపాలెం బీజేపీ నాయకులు ఎర్రోజు లక్ష్మణ్ శ్రీనివాస్ వెంట ఉన్నారు.



# ఎల్లంపల్లి జలాలతో వేములవాడ రూరల్‌కు జీవం రైతుల్లో హర్షం

**వేములవాడ,మార్చ్28:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని వంక సముద్రం చెరువులో ముత్తడి దుంకుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు వాక్కులభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతులు, ప్రజాప్రతినిధులు కలిసి ఎల్లంపల్లి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీరు విడుదల కావడంతో వేములవాడ రూరల్ పరిధిలోని పలు గ్రామాలకు సాగునీరు అందుతోంది. ఎండబారుతున్న పంట పొలాలకు నీరు చేరడంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

ఎమ్మెల్యే ముందుచూపు

**-- రైతులకు వరంగా ఎల్లంపల్లి జలాలు**

ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే పట్టుదలతో చేసిన కృషి ఫలితంగానే ఈరోజు ఎల్లంపల్లి జలాలు రైతుల పొలాలకు చేరాయని ప్రజలు ప్రశంసిస్తున్నారు. సాగునీటి సమస్యను సీరియస్‌గా తీసుకుని ఉన్నతాధికారులతో నిరంతరం సమన్వయం చేస్తూ, సమయానికి నీరు విడుదల చేయించడంలో ఎమ్మెల్యే కీలక పాత్ర పోషించినట్లు వెల్లడించారు.రైతుల ఇబ్బందులను అర్థం చేసుకుని తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా పంటలను కాపాడటంలో ఎమ్మెల్యే చూపిన చొరవ ప్రశంసనీయమని రైతులు తెలిపారు.ఈ నీటి సరఫరాతో పంటలు ఎండిపోకుండా రక్షించబడటమే కాకుండా, వ్యవసాయ కార్యకలాపాలకు నూతన ఉత్సాహం లభించిందని, వేములవాడ రూరల్ ప్రాంతంలో ఇది కీలక పరిణామంగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడుతు న్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశు రాం. సర్పంచులు లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి.ఉపసర్పంచ్ లు అనిల్. శంకరయ్య. లడ్డు. కాంగ్రెస్ పార్టీ సీనియర్. అడ్డిక జైపాల్ రెడ్డి. మరియు రైతులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు



# ఘన సన్మానం

**కరీంనగర్ టౌన్,మార్చి 28 (ప్రజాజ్యోతి )**

నగరంలోని గోదాంగడ్డ రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన వై. సునీల్ రావు ను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.అదేవిధంగా కార్పొరేటర్‌గా బాధ్యతలు చేపట్టిన పొన్నం లక్ష్మి మొండయ్య దంపతులను కూడా ఈ సందర్భంగా రజక సంఘం సభ్యులు సన్మానించారు.కార్యక్రమంలో సంఘం పెద్దలు, సభ్యులు పాల్గొని అభినందనలు తెలిపారు.



# ఇన్స్పైర్ మనక్ అవార్డ్‌కి ప్రగతి విద్యార్థుల ఎంపిక

**రామగిరి, మార్చి 28 (ప్రజాజ్యోతి) :**

రామగిరి మండలంలోని ప్రగతి హై స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి ప్రతిష్టాత్మకమైన ఇన్స్పైర్ మనక్ అవార్డ్ 2025-26కు ఎంపిక కావడం స్థానికంగా ఆనందాన్ని కలిగించింది. ఈ అవార్డుకు ఎంపికైన విద్యార్థులు ఏం.వర్షిని, ఎస్.ప్రసన్న దుర్గ తమ ప్రతిభతో పాఠశాలకు గౌరవం తీసుకువచ్చారు. వీరు 2026లో నిర్వహించబడే సైన్స్ ఫెయిర్‌లో వినూత్న ఆలోచనలతో రూపొందించిన రెండు ప్రాజెక్టులతో పాల్గొననున్నారు. షాకింగ్ గ్లోవ్స్ ప్రొటెక్షన్ అనే ప్రాజెక్ట్ ద్వారా వ్యక్తిగత భద్రతను మెరుగుపరచడం లక్ష్యంగా ఉండగా, ఆటోమేటిక్ షెల్టర్ వెండర్ ప్రాజెక్ట్ ద్వారా వీధి వ్యాపారులకు వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితుల నుండి రక్షణ కల్పించే పరిష్కారాన్ని ప్రతిపాదించారు. ఈ రెండు ఆవిష్కరణలు సామాజిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించబడినవిగా ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఈ విజయానికి గైడ్ టీచర్ టీ.సత్యనారాయణ కీలక పాత్ర పోషించారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందిస్తూ, వారి ఆలోచనలను ప్రాజెక్టుల రూపంలో మలచడంలో ఆయన చేసిన కృషి ప్రశంసనీయం. పాఠశాల స్థాయిలోనే పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించడం ద్వారా విద్యార్థులను జాతీయ స్థాయికి తీసుకువెళ్లడంలో ఆయన సహకారం ముఖ్యంగా నిలిచింది. విద్యార్థుల ఎంపికపై పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, ఇంచార్జ్ గోవర్ధన్ రావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే అధ్యాపక బృందం కూడా విద్యార్థుల ప్రతిభను కొనియాడుతూ, వారి ప్రయాణానికి పూర్తి మద్దతు అందిస్తామని తెలిపారు. ఈ విజయంతో రామగిరి మండలంలోని విద్యార్థుల ప్రతిభ మరోసారి వెలుగులోకి వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉన్నత స్థాయి ఆవిష్కరణలు సాధ్యమని ఈ సంఘటన నిరూపించింది.




# మోడల్ స్కూల్ లో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'

ఇల్లంతకుంట మార్చ్ 28(ప్రజా జ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం

రహీంఖాన్ పేట్ మోడల్ స్కూల్ లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గంగాధర్ మాట్లాడుతూ దేశంలోని అన్ని భాషలకు సమ ప్రాధాన్యత కల్పించడంలో భాగంగానే ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఒక ప్రాంత ప్రజలు మరో భాష నేర్చుకోవడం పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్,హిందీ ఉపాధ్యాయులు అంజి రెడ్డి సరిత తదితరులు పాల్గొన్నారు.




# పర్యావరణ రక్షణ కొరకు ఏర్త్ అవర్.

**వేములవాడ,మార్చ్28:ప్రజాజ్యోతి.**

2007వ సంవత్సరం నుండి మార్చ్ 28 వ తేదీ రోజును ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కొరకు "ఏర్త్ అవర్' 'పాటిస్తున్నాం. 28శనివారం రోజున రాత్రి 8.30నిముషాలు నుండి 9.30 గంట ల వరకు ఒక గంటపాటు విద్యుత్ దీపాలు అర్పివేసి ఈ కర్యక్రమంలో పాలుగోనటున్నాం, పర్యావరణ పరిరక్షణ లో భాగముగా ఈ కార్యక్రమంజరుపుకొనుచున్నాముచిన్నప్రయత్నంవల్ల,పర్యావర ణముకు మేలు జరుగు తున్నది



# ఉత్తమ వేదికగా నిలిచిన "ప్రాణా 2026"

**కరీంనగర్ టౌన్,మార్చి 28 (ప్రజాజ్యోతి )**

భవిష్యత్ వైద్యుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో నిర్వహించిన "ప్రాణా--2026" అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కాన్ఫరెన్స్ శనివారం ఘనంగా జరిగింది. ప్రతిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ప్రా×మీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సు వైద్య విద్యార్థుల్లో విశేష స్పందనను రాబట్టింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (తెలంగాణ) డా. వి. రాజలింగం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్యలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలకు ప్రాధాన్యం పెరుగుతోందని, నైతిక విలువలు అత్యంత కీలకమని పేర్కొన్నారు.



వైద్యులు కేవలం చికిత్స అందించే వారిగా కాకుండా పరిశోధకులు, నాయకులుగా ఎదగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అండర్‌గ్రాడ్యుయేట్ విద్యార్థుల ంప్రశ్నించేస్వభావాన్నిపెంపొందించుకోవాలని, చిన్న స్థాయి పరిశోధనలు కూడా భవిష్యత్ ఆవిష్కరణలకు దారితీస్తాయని అన్నారు. టెక్నాలజీ వినియోగం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పేషెంట్ సెంట్రిక్ దృక్పథం వైద్య వృత్తిలో కీలకమని వివరించారు.మంచి వైద్యుడు వ్యాధిని చికిత్స చేస్తాడు, గొప్ప వైద్యుడు రోగిని సంపూర్ణంగా చూసుకుంటాడు" అని పేర్కొంటూ, విద్యార్థులు నిజాయితీ, పారదర్శకత, సేవాభావం వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు.

"ఎక్స్ ప్లోర్ -- ఎక్స్ పండ్ -- ఎక్సెల్ " అనే నినాదంతో నిర్వహించిన ఈ సదస్సులో వివిధ విభాగాలకు చెందిన నిపుణులు పాల్గొని తాజా వైద్య పరిజ్ఞానం, పరిశోధనలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు పేపర్ ప్రెజెంటేషన్లు, పోస్టర్ ప్రదర్శనలు, క్లినికల్ చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు.సదస్సులో డైరెక్టర్లు డా. బోయినిపల్లి హారిణి, డా. బోయినిపల్లి హాసిని, ప్రిన్సిపాల్ డా. పి.ఎల్. తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి సింగిల్ విండో సర్వసభ్య సమావేశం

**చొప్పదండి, మార్చి 28( ప్రజాజ్యోతి):**

చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 75వ వార్షిక సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ వార్షిక నివేదికను సభ్యులు సుదీర్ఘంగా చర్చించి, ఏకగ్రీవంగా ఆమోదించారు. సంఘం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన గత పాలక వర్గ సభ్యులను, వారు అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ సమావేశంలో ఘనంగా సన్మానించారు.రిటైర్డ్ డిసిఓ గుర్రం ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ పంట రుణాలు, వ్యక్తిగత రుణాలను రైతులు, సభ్యులు సకాలంలో తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, అప్పుడే సంఘం ఆర్థికంగా బలోపేతం అవుతుందని అన్నారు. వాయిదా మీరిన వ్యక్తిగత రుణాల వసూళ్ల కై సహకార చట్టం 1964 ప్రకారం వసూలు చేయాలని సూచించారు.మరే ఇతర వాణిజ్య బ్యాంకులకు లేని అధికారులు సహకార సంఘాలకు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. పిఐసి ఇన్చార్జి జమునరాణి మాట్లాడుతూ రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించని వారిపై సహకార చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే సమయంలో రుణ వసూళ్లలో సిబ్బంది ప్రదర్శిస్తున్న అంకితభావాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు.మాజీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ, పాలక వర్గాలు, సిబ్బంది మధ్య ఉన్న సమన్వయం వల్లే ఈ సంఘానికి పలుమార్లు 'ఉత్తమ సంఘం' అవార్డులు వరించాయని తెలిపారు. తమ హయాంలో సాధించిన అభివృద్ధి పనులను వారు గుర్తు చేసుకున్నారు.ప్రతి గ్రామంలో ఎరువుల గోదాముల నిర్మాణం వడ్ల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,సంఘానికి చెందిన 5.12 ఎకరాల స్థలంలో సోలార్ పవర్ ప్లాంట్ స్థాపన,రైతులకు అత్యాధునిక సాంకేతికతను అందించేలా డ్రోన్ స్ప్రే సౌకర్యం తక్కువ ధరకే మందులు అందించే జన ఔషధి కేంద్రం ఏర్పాటు ,రైతులకు అవసరమైన స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు, ఎరువులు పురుగు మందులను సకాలంలో పంపిణీ చేయడం



అని పేర్కొన్నారు.సంఘ కార్యదర్శి కళ్ళెం తిరుపతిరెడ్డి వార్షిక నివేదికను చదివి వినిపించగా, సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ పాలక వర్గ సభ్యులు గుర్రం ఆనందరెడ్డి, బండారి కొమురయ్య, కొస్న తిరుపతి రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, గుర్రం సునంద, దుర్గం పద్మ, నాంపెల్లి మల్లయ్య, రేవెల్లి బాలయ్య, లంబు రాజిరెడ్డి, సత్తు నర్సయ్య, మంగళారపు మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం, మున్సిపల్ కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, రాజన్నల రాజు, పిట్టల వెంకటేష్, నాయకులు పెరుమాండ్ల గంగయ్య, ముద్దసాని రంగయ్య, చిల్ల శ్రీనివాస్, సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ముగిసిన ఎన్సీసీ,ఆపదమిత్ర శిక్షణ శిబిరం

**కరీంనగర్ బ్యూరో, మార్చి 28( ప్రజాజ్యోతి )**

స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో పాఠశాలలో నిర్వహించిన ఎన్సీసీ--ఆపదమిత్ర శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, ఎన్సీసీ 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కర్నల్ ఏ.కే. జయంత తదితరులు కార్యక్రమానికి హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు దేశభక్తి, దేశ సమగ్రత ప్రతి పౌరునికి అత్యంత ముఖ్యమైన విలువలని పేర్కొన్నారు. విద్యార్థుల్లో కర్తవ్యబోధ, బాధ్యతా భావం పెంపొందించడంలో ఎన్సీసీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

లెఫ్టినెంట్ కర్నల్ ఏ.కే. జయంత మాట్లాడుతూ, విద్యార్థులకు చిన్న వయసు నుంచే దేశం పట్ల బాధ్యతలు, హక్కులు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఎన్సీసీ కార్యక్రమాలు దేశ రక్షణతో పాటు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.



వారం రోజులపాటు నిర్వహించిన ఈ శిబిరంలో విద్యార్థులకు విపత్తు నిర్వహణ, ప్రాథమిక సెర్చ్ అండ్ రెస్క్యూ విధానాలపై ప్రాయోగిక శిక్షణ ఇచ్చారు. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ాణ=ఫీ) బృందం ఆధ్వర్యంలో రోప్ రెస్క్యూ టెక్నిక్స్‌పై స్విమ్మింగ్ పూల్‌లో విన్యాసాలు నిర్వహించారు. ఈ శిక్షణ కేడెట్లలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు.శిబిరంలో పాల్గొన్న కేడెట్లకు పౌష్టికాహారం, వసతి వంటి అన్ని సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కేడెట్లకు ప్రశంసా పత్రాలు అందజేసి సన్మానించారు.శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల యాజమాన్యానికి ఎన్సీసీ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ కర్నల్ వి. కృష్ణ, సుబేదార్ మేజర్ జె. సూర్య ప్రసాద్, ఏఎన్ఓలు, జీసీఐలు, పీఐ సిబ్బంది, ఎన్సీసీ కేడెట్లు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 7వ తేదీన కోడెల పంపిణీ

**అందుబాటులో 300 కోడెలు**

**ఉమ్మడి కరీంనగర్, పరిసర జిల్లాల చిన్న, సన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలి**

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి , మార్చి - 28 (ప్రజాజ్యోతి)**

ఏప్రిల్7వ తేదీన వేములవాడ పరిధి తిప్పాపూర్ లోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్‌హాగోశాలలోని మధ్యస్థం నుంచి పెద్దగా ఉన్న 300 కోడెలు మంగళవారం ఉదయం 07.00 గంటలకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పరిసర జిల్లాల రైతులు అర్హులని స్పష్టం చేశారు. కోడెల కోసం 1.5 నుంచి 5 ఎకరాల వరకు సాగు భూమి ఉన్న సన్నకారు, చిన్నకారు రైతులు అర్హులని, వారు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్, తమ సమీప మండల వ్యవసాయ అధికారి/ ఏఈఓ నుంచి ధ్రువపత్రం, ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ ష్ట్రిజూం://తీుయుఖఅఖుంఅతీఎఅశ్రీశ్రీఖ్.వశ్రీఖఅస్త్రుఖుఖు.స్త్రశీజ.ఱఅ/ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులు దానికి సంబంధించిన పత్రాలతో వచ్చే నెల (ఏప్రిల్ ) 7వ తేదీన మంగళవారం ఉదయం 07.00 గంటలకు వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ గోశాలకు కోడెల కోసం రావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు. పక్కదారి పట్టినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ హెచ్చరించారు.

# మొలంగూర్ ఖిల్లా గుట్ట దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలి ,

**బయటపడ్డ గుప్త నిధుల తవ్వకాలు భయాందోళనతో గ్రామస్తులు,**

**శంకరపట్నం మార్చి 28 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోమొలంగూర్ ఖిల్లా తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో ఉన్న కోట. 13వ శతాబ్దంలో కాకతీయ రాజు ప్రతాపరుద్రుడు యొక్క సైన్యాధికారి అలిగిరి మహరాజ్ అనే సంస్థానదీశుడు ఈ గుట్టను తన ఖిల్లాగా చేసుకొని ఇక్కడినుండే ఓరుగల్లును పరిపాలించేవాడని చెబుతారు.ఇక్కడ దూద్ బావి, పురాతన శివాలయం, సెయింట్ మలాంగ్ షా వాలి సమాధి ఉంది. దూద్ బావిలో ఉన్న పాలవంటి నీటికి గొప్ప ఔషధ విలువలు ఉండి అనేక వ్యాధులను నయం చేసేవని, మలంగ్ షా వాలి యొక్క సమాధి కారణంగా దీనికి మోలాంగూర్ పేరు వచ్చిందని చెప్తున్నారు మొలంగూర్ ఖిల్లా ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు నైట్ వాచ్మెన్ ఏర్పాటు చేయాలి మొలంగూర్ ఖిల్లా ఆనవాళ్లను ధ్వంసం చేస్తూ గుప్త నిధులు కోసం తవ్వకాలు చేపడుతున్న ముఠాపై ఉన్నత శాఖ పోలీస్ రెవెన్యూ శాఖ అధికారులు పురావాస్తు శాఖ అధికారులు దృష్టి సారించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మొలంగూర్ ఖిల్లా చరిత్ర ఆనవాళ్లను కాపాడాల్సిందిగా కోరుకుంటున్నారు



# ఘనంగా శ్రీ మడేలేశ్వర స్వామి సీతాలమ్మ కల్యాణ మహోత్సవం



**గంభీరావుపేట మార్చి 28 (ప్రజాజ్యోతి):**

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో శ్రీ మడేలేశ్వర స్వామి -- సీతాలమ్మ కల్యాణ మహోత్సవం శనివారం రోజున రజక సంఘం ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, అనంతరం మంగళ వాయిద్యాల నడుమ అర్చకుల మంత్రోచ్ఛారణల మధ్య సంప్రదాయ పద్ధతుల్లో స్వామి-అమ్మవార్ల కల్యాణం అత్యంత వైభోపేతంగావైభోపేతంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవం అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదలు పంపిణీ చేశారు.

# రామానుజన్ గణిత ఒలింపియాడ్‌లో పారమిత విద్యార్థుల ప్రతిభ




**కరీంనగర్ టౌన్, మార్చి 28( ప్రజాజ్యోతి )**

శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రామానుజన్ గణిత ఒలింపియాడ్‌లో స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలో 10వ తరగతికి చెందిన పి. ప్రణవ్ చంద్ర రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించగా, 9వ తరగతికి చెందిన కష్యప్ చెన్న రెండవ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, గైడ్ టీచర్ పవన్ సింగతి, గణిత ఉపాధ్యాయులు అభినందించారు.

# బొమ్మలగుడి హుండీ ఆదాయం 94,788

**జమ్మికుంట, మార్చి28 ( ప్రజాజ్యోతి ):**



జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో ( బొమ్మల గుడి) హుండీ లెక్కింపు జిల్లా దేవాలయ పరిశీలకులు పి. సత్యనారాయణ, ఈఓ కె. సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.. భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా శనివారం లెక్కింపు చేయగా రూ.94,788 ఆదాయం లభించినట్లు వెల్లడించారు... భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. భక్తుల సహకారం అభినందనీయమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, దేవస్థాన సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే మోడీ ప్రభుత్వ లక్ష్యం

## నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ బ్యూరో, మార్చి 28( ప్రజాజ్యోతి )**



అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్యలు తీస్కోవడం జరుగుతుందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. పోషణ అభియాన్ పథకం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపం నివారించుటకు కరీంనగర్ నగరంలోని తీగలగుట్ట పల్లి అంగన్వాడీ కేంద్రంలో సాక్ష్యం అంగన్ వాడీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిడిపివో సభితతో కలిసి మంచి నీటీ ప్యూరీ ఫై, పోషణ వాటిక, బాల పేయింటింగ్, పిల్లల ఆట వస్తువులను ప్రారంభం చేశారు. అనంతం చిన్నారులతో ముఖాముఖిగా అప్యాయంగా మాట్లాడారు. పిల్లల విద్యాభ్యాసం, ఆటపటలు, అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణిలుకు బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను అంగన్వాడీ నిర్వహాకులను అడిగి తెలుసుకున్నారు. పాలు, గుడ్లు, నాణ్యతను స్వయంగా పరిశీలించారు. పిల్లల హాజరు శాతం, బరువు ఎత్తు నమోదు రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ...పిల్లలు శారీరకంగా... మానసికంగా ఎదగడానికి ఈ వయస్సు ఎంతో కీలకం అన్నారు. గర్భిణీ స్త్రీలతో పాటు, బాలింతలు చిన్నారులకు సరైన పౌష్టికాహారం అందించడం ద్వారా మాత్రమే ఆరోగ్య కరమైన భవిష్యత్తు తరాలను నిర్మించుకోగలమని అన్నారు. ఒక నగరం లేదా ఒక సమాజం అభివృద్ధి చెందాలంటే.. ముందుగా అక్కడి తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉండాల న్నారు.. అలాంటి బాధ్యతను తమ భుజాలపై వేసుకుని, ఒక తల్లిలా పిల్లలను సాకుతున్న అంగన్‌వాడీ సిబ్బంది సేవలు వెలకట్టలేమని అభినందించారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పోషక అభియాన్, సాక్ష్యం అంగన్ వాడీ కార్యక్రమాల ద్వారా ఒక వైపు పోషక విలువతో కూడిన పాలు, గుడ్లు, బాలామృతం, పప్పు, మరో వైపు మౌలిక సదుపాయాల కల్పన చేపడుతుందని తెలిపారు. నగర వ్యాప్తంగా 35 అంగన్వాడీ కేంద్రాల్లో వసతి సౌకర్యాల కోసం ప్రభుత్వం ఒక్కో అంగన్వాడికి 35 లక్షల నిధులు విడుదల చేసిందన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీ స్త్రీల కోసం నీటి శుద్ధీకరణ యంత్రం, మరియు పోషణ వాటిక, ఎల్‌ఈడీ టీవీలు, బాల పేయింటింగ్, ఆట వస్తువులు, మరుగు దొడ్లు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 269 అంగన్వాడీ కేంద్రాల్లో ఇలాంటి వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను కూడ పిల్లల తల్లిదండ్రులు సపోర్ట్ చేస్తూ... పిల్లలను తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని పిలుపు నిచ్చారు. అంగన్వాడీ కేంద్రంలో హాజరు శాతం పెరిగేలా సంబంధిత టీచర్లు, సీడిపివో అధికారులు సిబ్బంది చర్యలు తీస్కోవాలన్నారు.

# వావిలాల లో ఉచిత వైద్య శిబిరం

**జమ్మికుంట, మార్చి28 ( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా స్పెషలిస్ట్ వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు వైద్యాధికారిణి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కొండా అర్జున్ హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు డాక్టర్ వరుణ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నుంచి వచ్చిన ఎముకల, డెంటల్, కంటి, పిల్లల, గైనకాలజీ, జనరల్ మెడిసిన్ నిపుణుల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, తగినంత నీరు త్రాగాలని, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని, తెలుపు రంగు కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. ఈ శిబిరంలో 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. 37 మందికి ల్యాబ్



పరీక్షలు చేసి రక్త నమూనాలను సేకరించి తదుపరి పరీక్షల కోసం పంపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండా అర్జున్, డాక్టర్ వరుణ, మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సతీష్, హెల్త్ సూపర్‌వైజర్లు, స్పెషలిస్ట్ వైద్యులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు..

# గంజాయి మొక్కలు సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**వేములవాడ,మార్చ్,28:ప్రజజ్యోతి.**

శనివారం రోజున వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారం గ్రామ శివారులో ఉత్తరప్రదేశ్ రాష్టానికి చెందిన అచ్చే లాల్ అనే వ్యక్తి గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తున్నాడని విశ్వసనీయ సమాచారం అందినది. పై సమాచారంపై వెంటనే స్పందించిన ఎస్సై శ్రీనివాస్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని, పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తదనంతరం కేసు నమోదు చేసి, ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఏ. శ్రీనివాసులు గంజాయి మొక్కలను స్వాధీనం చేసిన ఎస్సై శ్రీనివాస్, పిసి మహిపాల్, పిసి సంతోష్ మరియు హోంగార్డ్ ఆనంద్‌లను అభినందించారు. గంజాయి మొక్కలను సాగు చేయడం, గంజాయి ని రవాణా



చేయడం, విక్రయించడం లేదా వినియోగించడం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని తెలియజేయబడినది. అలాగే, ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా సమాచారం అందజేయవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ప్రజలకు విజ్ఞప్తి చేయబడినది.

# చెక్కపల్లి పాఠశాలలో విద్యార్థులచే విత్తన బంతుల తయారీ

**వేములవాడ,మార్చి,28:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులచే విత్తన బంతులను తయారు చేయించడంతో పాటు డ్రాయింగ్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. అడవులను సంరక్షించడంలో భాగంగా ఈ విత్తన బంతులు (సీడ్ బాల్స్) ఎంతగానో ఉపయోగపడతాయి, అంతేకాకుండా విద్యార్థులకు విత్తన బంతులు తయారు చేయడం పై అవగాహనతో పాటు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా పచ్చని చెట్లను విస్తరించడంలో ఇట్టి విత్తన బంతుల యొక్క ప్రాధాన్యత విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 70 మంది విద్యార్థులు 1000కి పైగా విత్తన బంతులను తయారు చేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకిని. కిషన్ గారు సీడ్ బాల్స్ అడవులను పెంపొందించడంలో ప్రముఖ పాత్ర వహిస్తాయని తెలియజేస్తూ, ఇట్టి విత్తనబంతులను తయారుచేసిన విద్యార్థిని, విద్యార్థులను మరియు నేషనల్ గ్రీన్ కోర్ గైడ్ టీచర్ దూస.సంతోష్ ని అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

**కలెక్టర్ చిత్రా మిశ్రా**

**తిమ్మాపూర్, మార్చి 28( ప్రజాజ్యోతి )**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తుమ్మనవేణ రజిత, కుంటు రాధలతో మాట్లాడి ఇంటి నిర్మాణానికి అయిన ఖర్చు, ప్రభుత్వం నుంచి అందిన బిల్లులు తదితర వివరాలను తెలుసుకున్నారు. గృహ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకుని పూర్తి ప్రయోజనం పొందాలని సూచించారు. పౌసింగ్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశమై లబ్ధి దారులను ప్రోత్సహించి ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు దిశానిర్దేశం చేశారు. మోడల్ గ్రామాలు, తొలి దఫాలో ఎంపికైన లబ్ధిదారుల ఇండ్లు 100 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

ఈ పరిశీలనలో గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు సంచాలకులు శ్రీనివాస్, డి.ఈ వెంకటరమణ, ఏ.ఈ శ్రీజ, ఎంపీడీవో మల్హోత్రా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# నంది మేడారం కోర్టులో లోక్ అదాలత్ విజయవంతం

**211 కేసులకు పరిష్కారం**

**ధర్మారం,మార్చి28(ప్రజా జ్యోతి న్యూస్):**

ధర్మారం మండలం నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి, జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ మట్ట సరిత ఆధ్వర్యంలో పలు కేసులకు పరస్పర రాజీతో పరిష్కారం చూపించారు. లోక్ అదాలత్ 9, అడ్మిషన్ 8, ఎస్టీసీ (డీడీ) 59, ఎస్టీసీ (పెట్టీ) 129, సైబర్ క్రైమ్ 6 మొత్తం 211 కేసులు పరిష్కారమైనట్లు జడ్జి సరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మారం ఎస్ఐ ఎం. ప్రవీణ్ కుమార్, లోక్ అదాలత్ సభ్యులు జాయింట్ సెక్రటరీ ఆకారి రాజేశం, ట్రెజరర్ నూనె సత్యనారాయణ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ భీమారపు సంపత్, సీనియర్ న్యాయవాది ఎంపల్లి ప్రకాష్, కోర్టు సిబ్బంది,కక్షిదారులు పాల్గొన్నారు.



# ఇండ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోండి


ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు తన నివాసంలో సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకున్న మంత్రి, శనివారం టీజీరెడ్కో అధికారులతో కలిసి దాని పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా 'ప్రధానమంత్రి సూర్యఘర్ – – ముఫ్త్ బిజిలీ యోజన'పై అవగాహన కరపత్రాలను విడుదల చేశారు.

ఈ పథకం కింద దేశవ్యాప్తంగా కోటి ఇండ్లపై సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేసి, ఒక్కో కుటుంబానికి నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించాలనే లక్ష్యంతో రూ.75 వేల కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 5 నుంచి 7 వేల కుటుంబాలు లబ్ధి పొందేలా నిధులు కేటాయించామని పేర్కొన్నారు.

సోలార్ వ్యవస్థలపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకునే వారికి రూ.30 వేల నుంచి రూ.78 వేల వరకు సబ్సిడీతో పాటు 80 శాతం వరకు రుణ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

విద్యుత్ కొనుగోలు చేసే స్థాయి నుంచి ఉత్పత్తి చేసి అమ్మే స్థాయికి ప్రజలు చేరుకోవాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. రైతులు, సామాన్య ప్రజలు సౌరశక్తిని వినియోగించి అదనపు విద్యుత్‌ను డిస్కంలకు విక్రయించి ఆదాయం పొందవచ్చని సూచించారు. అదనంగా, వ్యవసాయంలో సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించేందుకు పి ఎం కుసుమ్ పథకం అమలు జరుగుతోందని తెలిపారు. ఈ పథకం కింద తెలంగాణలో 1800 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా టీజీ రెడ్కో పనిచేస్తోందన్నారు. అయితే కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో దరఖాస్తుల సంఖ్య తక్కువగా ఉందని పేర్కొంటూ, రైతులు పెద్ద ఎత్తున ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# పొట్ట దశలో వరి పైరు ధ్వంసం చేస్తున్న వానరులు



**శంకరపట్నం: మార్చ్ 27 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా,శంకరపట్నం మండల పరిధిలోని మొలంగూర్ నల్ల వెంకయ్య పల్లి ,గుడాటిపల్లి చింతలపల్లి, కొత్త గట్టు ఆముదాల పల్లి, కోతుల బెడద తీవ్రరూపం దాల్చుతుంది రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇండ్లలోకి చొరబడి హంగామా సృష్టిస్తున్న కోతులు పంట చేనులను సైతం వదలడం లేదు. అడ్డుకోబోయే వారిపై దాడులకు పాల్పడి,ప్రజలను భయబంత్రులకు గురి చేస్తున్నయి. పలు గ్రామాల్లో పొట్ట దశలో ఉన్న వరి పైరును ధ్వంసం చేస్తున్నాయని, కోతుల బెడద నుంచి రక్షించాలని అధికారులను రైతులు కోరుతున్నారు

# న్యూ కొత్తపల్లిలో గ్రామసభ

**ధర్మారం,మార్చి28(ప్రజా జ్యోతి న్యూస్):**

ధర్మారం మండలం న్యూ కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మోతె నందాల మల్లేశం అధ్యక్షతన శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ పై చర్చించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ప్రజల సమక్షంలో గుర్తించినట్లు సర్పంచ్ మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,ఉప సర్పంచ్ ఐలవేణి తిరుపతి,వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



# అంగన్వాడిలో చిన్నారులకు అన్నప్రసన్న...

**కొనరావుపేట, మార్చి. 28(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం నాగారం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అన్న ప్రసన్న కార్యక్రమానికి సర్పంచ్ అప్పల నాగభూషణం,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా . చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించి గర్భిణీలకు అవసరమైన పోషకాహార పదార్థాలను పంపిణీ చేశారు. గర్భిణీల ఆరోగ్యం సమతుల్య ఆహారం అవసరం గురించి వివరించి తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఊరడి గంగయ్య, సూర్య ప్రశాంత్ ,అంగన్వాడీ టీచర్ తీగల అంజలి ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మేకల లక్ష్మి, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ ,పాల్గొన్నారు.



## ఖిలావనపర్తిలో గ్రామసభ

- ప్లాస్టిక్ నిషేధంపై తీర్మానం




**ధర్మారం మార్చి28(ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ మోతె కనకయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా రానున్న ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన గ్రామాభివృద్ధి పనులను ప్రజల సమక్షంలో గుర్తించి చర్చించారు.గ్రామంలో పారిశుధ్యం,మౌలిక వసతుల అభివృద్ధి,రోడ్లు,తాగునీటి వంటి అంశాలపై గ్రామస్తుల సూచనలు స్వీకరించారు.అలాగే ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలు, క్యాన్సర్ వంటి వ్యాధుల ముప్పుపై అవగాహన కల్పించారు.గ్రామంలో ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తూ గ్రామసభలో తీర్మానం చేశారు. ప్రజలు పర్యావరణ హిత చర్యలు పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోతె కావ్య వెంకటస్వామి, వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి మారుతి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

- హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలి.
- సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాల్ని నడపొద్దు.
- డ్రైవర్లకు పలు సూచనలు చేసిన సీపీ గౌస్ అలం.



**గంగాధర మార్చ్ 28:(ప్రజా జ్యోతి)**
గంగాధర మండలం మధుర నగర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శనివారం పోలీస్ ఆధ్వర్యంలో ఆరైవ్ అలైవ్ కార్యక్రమం పేరిట ఆటో, కార్, లారీ మరియు ఇతర డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలను ఎక్కువగా హెల్మెట్ దరించని వారే చనిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. డ్రైవింగ్ చేసే సమయాలలో సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాల్ని నడపొద్దు అని వాహనదారులను కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్, చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ లు బి. వంశీ కృష్ణ, నరేష్ రెడ్డి, రాజు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, రజినీ, గంగాధర తహశీల్దార్ అంబటి రజిత, ఎంపీడీవో డి. రాము, సర్పంచ్లు వేముల భాస్కర్, ముద్దం నగేష్, మల్యాల వినయ్ సాగర్, రెండ్ల శ్రీనివాస్, దూలం కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్యానల్ పనితీరుని పరిశీలించిన కేంద్ర సహాయ మంత్రి



**జమ్మికుంట, మార్చి28 ( ప్రజాజ్యోతి ):**
కోటి ఇండ్లల్లో సోలార్ వ్యవస్థ ఏర్పాటే మోదీ సర్కార్ లక్ష్యం అని, సోలార్ ప్యానెల్ పై సబ్సిడీతోపాటు 80 శాతం లోన్ సద్వినియోగం చేసుకోవాలని పేదలకు సైతం భారం లేకుండా సోలార్ ను ఏర్పాటు చేసుకునే వీలుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.. మంత్రి తన నివాసంలో జమ్మికుంట కి చెందిన కార్తికేయ సోలార్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటుచేసిన సోలార్ పవర్ పాయింట్ని అధికారులతో కలిసి పరిశీలించారు.. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు వారి వారి నివాసంలో ఉన్న స్థలాన్ని బట్టి సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని వినియోగించుకొని విద్యుత్ ఉత్పత్తి చేసి మళ్లీ ప్రభుత్వానికి అమ్ముతూ ఆదాయం కూడా పొందవచ్చని తెలిపారు..సోలార్ విద్యుత్ లబ్దిదారుల కోసం రూ.75 వేల కోట్లకుపైగా నిధులను కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ సోలార్ వ్యవస్థపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో కార్తికేయ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ డిస్ట్రిబ్యూటర్ సురేందర్ రెడ్డి, టీజీరెడ్కో అధికారులు, డిస్ట్రిబ్యూటర్ తో పాల్గొన్నారు..

## ఉపాధి పని కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**తంగళ్ళపల్లి మార్చి28(ప్రజా జ్యోతి)**
తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లె గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఉపాధి హామీ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఎదీ-+ =ూవీ + పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏటా 125 రోజులపాటు పని కల్పించాల్సి ఉండగా తెలంగాణలో ఆ లక్ష్యం సాధ్యం కావడం లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా సిరిసిల్ల జిల్లాలో పరిస్థితి మరింత నిరాశాజనకంగా ఉందని 92 వేల జాబ్ కార్డులు ఉన్నప్పటికీ సగటున 50 రోజులపాటు మాత్రమే పని కల్పిస్తున్నారని చెప్పారు. 2026-27 కేంద్ర బడ్జెట్లో ఈ పథకానికి రూ.95,692 కోట్లను కేటాయించామని గ్రామీణాభివృద్ధి బడ్జెట్లో పెద్ద భాగం దీనికే వెచ్చిస్తున్నామని తెలిపారు. తెలంగాణకు కూడా ఈ పథకం కింద భారీగా నిధులు వచ్చే అవకా శమున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వాటిని స వ ం ర్థ ం గా వినియోగించడం లేదని విమర్శించారు. ఖర్చులో 60 శాతం నిధులు కేంద్రం విడుదల చేస్తున్నప్పటికీ,రాష్ట్రం తన వాటా నిధులను ఆలస్యం చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా అంకిరెడ్డిపల్లె గ్రామంలో రూ.25 లక్షలతో, ముస్తాబాద్లో రూ.10 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గతంలో కూడా తన పార్లమెంట్ పరిధిలో భారీగా నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీలు, మున్సిపాలిటీలకు తగిన నిధులు ఇవ్వడం లేదని, ఎరువుల పంపిణీ విషయంలో కూడా రాష్ట్రం నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ స్థాపనను స్వాగతిస్తూ,ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ ఏర్పాటు చేయవచ్చని,ప్రజల కోసం పని చేసే పార్టీలకే మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వికాస్ రావు,బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డవేని గోపి,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు,నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి పని కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**తంగళ్ళపల్లి మార్చి28(ప్రజా జ్యోతి)**
తంగళ్ళపల్లి మండలం అంకిరెడ్డిపల్లె గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఉపాధి హామీ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఎదీ-+ =ూవీ + పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏటా 125 రోజులపాటు పని కల్పించాల్సి ఉండగా తెలంగాణలో ఆ లక్ష్యం సాధ్యం కావడం లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా సిరిసిల్ల జిల్లాలో పరిస్థితి మరింత నిరాశాజనకంగా ఉందని 92 వేల జాబ్ కార్డులు ఉన్నప్పటికీ సగటున 50 రోజులపాటు మాత్రమే పని కల్పిస్తున్నారని చెప్పారు. 2026-27 కేంద్ర బడ్జెట్లో ఈ పథకానికి రూ.95,692 కోట్లను కే టా ం ు ం చా వ ు ని గ్రామీణాభివృద్ధి బడ్జెట్లో పెద్ద భాగం దీనికే వెచ్చిస్తున్నామని తెలిపారు. తెలంగాణకు కూడా ఈ పథకం కింద భారీగా నిధులు వచ్చే అవకాశమున్నప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం వాటిని సమర్థంగా వినియోగించడం లేదని విమర్శించారు. ఖర్చులో 60 శాతం నిధులు కేంద్రం విడుదల చేస్తున్నప్పటికీ,రాష్ట్రం తన వాటా నిధులను ఆలస్యం చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా అంకిరెడ్డిపల్లె గ్రామంలో రూ.25 లక్షలతో, ముస్తాబాద్లో రూ.10 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గతంలో కూడా తన పార్లమెంట్ పరిధిలో భారీగా నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీలు, మున్సిపాలిటీలకు తగిన నిధులు ఇవ్వడం లేదని, ఎరువుల పంపిణీ విషయంలో కూడా రాష్ట్రం నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ స్థాపనను స్వాగతిస్తూ,ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయ పార్టీ ఏర్పాటు చేయవచ్చని,ప్రజల కోసం పని చేసే పార్టీలకే మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వికాస్ రావు,బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డవేని గోపి,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు,నాయకులు పాల్గొన్నారు.

## నిర్మల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలెబ్రేషన్స్.




**వేములవాడ,మార్చ్, 28:ప్రజాజ్యోతి.**
ఈరోజు నిర్మల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ప్రీ ప్రైమరీ విద్యార్థులు వారి యొక్క గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ అంగరంగ వైభవంగా పూర్తి చేసుకున్నారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులు వారి ప్రతిభ సృజనాత్మకతలను పెంపొందించుకుంటూ వారిలోని నైపు ణ్యాలు వెలికి తీసే విధంగా ఈ కార్యక్రమం చాలా ఆహ్లాదకరంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రెవరెండ్ సిస్టర్ క్యాస్పర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ అరసి విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ మాట్లాడుతూ చిన్నతనం నుండి ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు ఎదగాలని చక్కని క్రమశిక్షణ పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో ఇంత చక్కటి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు పాఠశాల యాజమాన్యానికి వారి యొక్క అభినందనలు తెలిపారు.

## ఈనెల 30 న..పెద్దంపేట లో. అంటరానితనం నిర్మూలన కార్యక్రమం

తహసిల్దార్ రాపల్లి . రాముడు

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 28 (ప్రజా జ్యోతి)**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామంలో .ఈ నెల 30 సోమవారం రోజున .ఉదయం 10:30 కు అంటరానితనం. నిర్మూలన కార్యక్రమాన్ని. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిర్వహించనున్నట్లు. తహసిల్దార్ రాపల్లి రాముడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు .దళిత సంఘాల నాయకులు .తదితరులు హాజరు కావాలని. ఆయన సూచించారు.

# అట్టహాసంగా రాములోరి పట్టాభిషేకం

**- నయనానందంతో తిలకించిన భక్తులు**

**- స్వామి వారికి స్వర్ణ కిరీటం స్వర్ణ పుష్పాల అలంకార**

**- శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శారె పూలు అందజేత**

**ఇల్లందకుంట, మార్చి28 ( ప్రజాజ్యోతి ):**
ఇల్లందకుంట లో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. వేలాది మంది భక్తుల సమక్షంలో వేద మంత్రోచ్చారణలు, జయ జయధ్వానాలు మార్మోగుతుండగా ఆలయ అర్చకులు పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా వైభవంగా నిర్వహించారు.. పరిపాలనా దక్షతతో సుభిక్ష రాజ్యాన్ని నెలకొల్పిన రాఘవోత్తముడిని భక్తజనం కొనియాడే ఉత్సవం ఆద్యంతం అట్టహాసంగా జరిగింది. . ఆలయ అర్చకులు శేషం వంశీదరచార్యులు స్వామివారిని ప్రత్యేక పట్టు వస్త్రాల చే, పూల మాలలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వర్ణ కిరీటం స్వామివారికి తిరుటంగా ధరింప చేశారు అనంతరం స్వర్ణ పుష్పాలచే అభిషేకం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక హోమాన్ని నిర్వహించారు. తిలకుడు, దశరథ నందనుడు, శ్రీరామ మహాపట్టాభిషేక వేడుకతో ఇల్లందకుంట దివ్యక్షేత్రం పులకించింది. జగదేకవీరుడు, జగన్మాతను మనువాడిన దృశ్యాలు మది నిండా ఉండగా, మరుసటి రోజునే అంగరంగ వైభవంగా పట్టాభిషిక్తుడై భక్త కోటికి అభయమిచ్చాడు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో దేవస్థాన మాఢవీధులు సర్వాంగ సుందరంగా మారగా, నిత్య పూర్ణాహుతి అనంతరం దేవ దేవుడు పల్లకిలో ఆలయ మండపానికి చేరుకున్నారు.

**●హనుమకొండ శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శారె పూలు, పండ్లు అందజేత :**
హనుమకొండకు చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర భక్తమండలి మహిళా భక్తులు సీతమ్మవారికి కళ్యాణం అనంతరం నిర్వహించే పట్టాభిషేక మహోత్సవానికి శారెపోసి పూలు, పండ్లు సమర్పించారు. భక్త మండలి సభ్యులు సరిత లావణ్య మాట్లాడుతూ... అపర భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి కి అత్యంత వైభవంగా నిర్వహించే పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమానికి గత మూడు సంవత్సరాలుగా సారే కార్యక్రమాలు అందజేస్తున్నామని తెలిపారు.. సీతమ్మ తల్లికి సమర్పించడం ద్వారా తమకు దీనిదేన అభివృద్ధి జరుగుతూ అందరూ సుఖశాంతులతో ఉంటున్నామని భవిష్యత్తులో మరింత వైభవంగా నిర్వహించడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.మాధవి, ఇంద్ర, శ్రీదేవి, సరళ, నూకంబికా, అపర్ణ, సునీత ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో సమర్పించిన పూలు, పండ్లతో సీతమ్మవారిని శోభాయమానంగా అలంకరించగా, ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ సందర్భంగా మహిళా భక్తులు అమ్మవారి ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.





**●భక్తుల మదిని దోచిన పట్టాభిషేక వేడుక :**
శ్రీరామ నామ స్మరణతో మార్మోగుతున్న స్వామివారి కళ్యాణ మండపంలో జరిగిన పట్టాభిషేక మహోత్సవం ఆద్యంతం భక్తుల మదిని దోచుకుంది. వేద మంత్రోచ్చారణలు, జయజయధ్వానాల నడుమ సాగిన ఈ దివ్య కార్యక్రమం ప్రతి భక్తుడిలో ఆధ్యాత్మిక ఉల్లాసాన్ని నింపింది. స్వామివారి దివ్య మంగళ విగ్రహం ముందర భక్తులు శ్రీరామ నామాన్ని జపిస్తూ పరవశించిపోయారు.ప్రధాన అర్చకులు వంశీదరాచార్యుల పర్యవేక్షణలో నిర్వహించిన విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం వంటి వైదిక కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో సాగాయి. ప్రతి క్రతువులోనూ ఆధ్యాత్మికత ప్రతిబింబించగా, ఆలయ ప్రాంగణం పవిత్రతతో నిండిపోయింది.ఈ సందర్భంగా వైదిక పండితులు శ్రీరాముడి పరిపాలనలో నెలకొన్న రామరాజ్యం గొప్పతనాన్ని విశదీకరించారు. ప్రజల సంక్షేమం, ధర్మపాలన, న్యాయబద్ధమైన పాలన ఎలా ఉండాలో శ్రీరాముడు చూపించిన ఆదర్శాన్ని వారు కొనియాడారు. అయోధ్యను సుభిక్షంగా, సమృద్ధిగా తీర్చిదిద్దిన విధానం నేటి పాలకులకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు, ఈఓ సుధాకర్, డైరెక్టర్లు భక్తులు పాల్గొన్నారు.

## గోవిందరావుపేట తండాలో ప్రభుత్వ స్థల వివాదం...

**- గుడి నిర్మాణాన్ని అడ్డుకుంటున్న కొందరు వ్యక్తులు**

**- డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**



కోనరావుపేట, మార్చి .28(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం గోవిందరావుపేట తండాలో ప్రభుత్వ స్థల వినియోగంపై వివాదం నెలకొంది.సుమారు 18 ఏళ్ల క్రితం ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో, ప్రస్తుతం గ్రామాభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పంచాయతీ తీర్మానం ప్రకారం సదరు స్థలంలో పంచాయతీ భవనం, మహిళా సంఘం భవనం, మరియు శుద్ధ జల కేంద్రం నిర్మించాలని నిర్ణయించామని. ఇందులో భాగంగా పంచాయతీ భవనం, మహిళా సంఘం భవన నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభమై కొనసాగుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ స్థలంలో అధికారికంగా 'భాగ్ బండార్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో తండా వాసులందరూ కలిసి అక్కడ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మించాలని నిర్ణయించగా, గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అడ్డుకుంటున్నారని తండా వాసులు ఆరోపిస్తున్నారు. తండాలో మొత్తం 120 కుటుంబాలు ఉండగా, కేవలం 20 కుటుంబాలకు చెందిన వారే ఈ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారని వారు పేర్కొన్నారు. గత పాలకుల కాలం నుండి సాగుతున్న ఈ వివాదంపై ఉన్నతాధికారులు స్పందించి, తండా వాసుల మనోభావాలకు అనుగుణంగా గుడి నిర్మాణానికి సహకరించాలని కోరుతూ డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కు వినతి పత్రం సమర్పించారు.

## మహాజనసభ

## వ్యవసాయానికి ప్రత్యమ్నాయం పాడి పరిశ్రమ





**గంభీరావుపేట, మార్చి 28 (ప్రజా జ్యోతి) :**
గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున బానోతా బానోత్ రాములయ్యకు ఆధ్వర్యంలో మహాజనసభ నిర్వహించారు.
వరి ధాన్యం పండిస్తూ పంట కొనుగోలు కోసం ప్రభుత్వం తో పాటు ఇతరులపై ఆధారపడకుండా ఉండాలంటే రైతులు పంట మార్పిడిపై ఆలోచన చేయాలని, వ్యవసాయానికి ప్రత్యమ్నాయం పాడి పరిశ్రమ అని దానితో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందనినాస్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమీక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి రాజిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహజన సభకు కొండూరి రవీందర్రావు ముఖ్య అథితిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వరి పంటపై రైతులు ఆధారపడకుండా పంట మార్పిడిపై రైతులు ఆలో న చేస్తే రెండు విధాలుగా లాభం సమకూరుతుందన్నారు. భూసారం పెరగడంతో పాటు, నీటి వినియోగం తగ్గుతుందన్నారు. గంభీరావుపేట సహకారం ఉండటం గర్వంగా ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైస్ మిల్లులను నిర్మించామన్నారు. ఉమ్మడి జిల్లాలో సంఘం ఆధ్వర్యంలో 75 మెట్రిక్ టన్నుల గోదాంలను నిర్మించి ఎఫ్సిఐకి 25సంవత్సరాల పాటు లీజు అగ్రిమెంటు చేసుకున్నామన్నారు. దీని వలన సంఘాని అదనం ఆదాయం సమకూరుతుందన్నారు. దీంతో పాటు రవేల మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ఏర్పాటు జరుగుతుందన్నార. గత రసంవత్సరాల పాటు తమ పాలక వర్గం ఉత్తమ సేవలందించి సంఘంను లాభాల బాటలో నడిపిందని గుర్తు చేశారు. ఆయిల్ ఫాం పంట వేయడం వలన కొనుగోలు చేసే ఫ్యాక్టరినీ కూడా ప్రభుత్వం మనకు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. కాబట్టి రైతులు ఆయిల్ ఫాం పంట వేయడానికి మొగ్గు చూపాలన్నారు. అనంతరం రైతులు సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రత్యేకాధికారి రాములుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, సహకార సంఘం ప్రత్యేకాధికారి బానోతు రాములు, కార్యదర్శి రాజిరెడ్డి. సహకార సంఘం మాజి ఉపాధ్యక్షులు రామాంజనేయులుగౌడ్, డైరెక్టర్లు ధనరాజ్, మల్యాల రాజవీరయ్య, నర్సయ్య, బీండ్లు. నాయకులు అక్క ఎల్లి బాలయ్య, రెడ్డిమల్ల రాజనర్సు, శ్రీమతి, ప్రశాంత్. సిబ్బంది నాగరాజు, మహేందర్, దేవేందర్. అనిల్. నవీస్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు



**ధర్మారం,మార్చి28(ప్రజా జ్యోతి న్యూస్):**
ధర్మారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా,శిశు ,దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం,జిల్లా మహిళా సాధికారత కేంద్రం సౌజన్యంతో ధర్మారం మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలల సంక్షేమం,రక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు.ముఖ్యంగా బాల్య వివాహాలు,బాల కార్మికత్వం,బడి మానేసిన పిల్లలు,అనాధ పిల్లలు, బాలల అక్రమ రవాణా బాలలపై జరిగే వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు కమిటీ చురుకైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.ప్రతి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలల హక్కులను పరిరక్షించాలని సూచించారు.అదేవిధంగా ధర్మారం మండలాన్ని "బాలల స్నేహపూర్వ మండలం"గా అభివృద్ధి చేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇన్చార్జ్ శ్రీనివాస్,మండల వైద్యాధికారి డా.అనుదీప్,ఎస్సై ప్రవీణ్ కుమార్,మండల విద్యాధికారి ప్రభాకర్ లేబర్ ఆఫీసర్ హేమలత, ఐసిడిఎస్ సూపర్వైజర్ బ్లాండిన, భాగ్య లక్ష్మి,లంబడి తండా మరియు మేడారం గ్రామాల సర్పంచ్లు,డిసిపియు యూనిట్కు చెందిన ప్రొటెక్షన్ ఆఫీసర్లు కనకరాజు,నిర్మల,జిల్లా మహిళా సాధికారత కో ఆర్డినేటర్ దయ అరుణ,చైల్డ్ హెల్ప్లైన్ సూపర్వైజర్లు సంతోష్,రమాదేవి,మండల సమైక్య అధ్యక్షురాలు లావణ్య పాల్గొన్నారు.

## మహిళ సాధికారత పైన అవగాహన కార్యక్రమం



**ధర్మారం,మార్చి28(ప్రజా జ్యోతి న్యూస్):**
మండలంలోని మండల సమాఖ్య మీటింగ్ లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ మహిళా అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న పథకాల పై, మహిళ హక్కులు,చట్టాలు, పర్సనల్ హైజీన్,టోల్ ఫ్రీ నెంబర్ల,మహిళ,శిశు, దివ్యాంగ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ యొక్క సేవల పైన అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపియం పోషం,మండల సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య,కార్యదర్శి స్వప్న, రజిని,స్వశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్సీ ఎల్. రమణ

## రాయికల్ మండలంలో పరామర్శలు, ఆర్థిక సాయం



**రాయికల్, మార్చి 28 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ మానవత్వాన్ని చాటుతూ అనారోగ్యం, మరణాలతో బాధపడుతున్న పలు కుటుంబాలను పరామర్శించారు. మండలంలోని కుమ్మరిపల్లి, భూపతిపూర్ గ్రామాల్లో అనారోగ్యంతో చికిత్స పొందిన సంజీవరెడ్డి, మహేశ్వర్ రావు కుటుంబాలను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అలాగే మూటపెల్లి గ్రామానికి చెందిన ఇమ్మనేని వెంకటేశ్వర్లు తల్లి సత్తమ్మ, రాయికల్ పట్టణంలోని ఆంధ్రజ్యోతి విలేకరి వేణు తల్లి అనసూయ, పటేల్ శివ తండ్రి మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపారు. అదేవిధంగా ధర్మాజీపేటలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బిఆర్ఎస్ నాయకుడు గూగులవత్ చిరంజీవి నాయక్ కుటుంబాన్ని కలిసి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్, మున్సిపల్ చైర్మన్ కట్కం రవిందర్, మండల పట్టణ కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, ధర్మాజీపేట సర్పంచ్ గంగారెడ్డి, నాయకులు మారంపల్లి సాయికుమార్, రుక్కు బాయ్, సోహైల్, గంగారాం, ఇంతియాజ్, అభికృష్ణ, లక్ష్మణ్, తిరుపతి, రంజిత్, రాంప్రసాద్, తిరుపతి రెడ్డి, హరీష్, దమోదర్, పృద్వి రాజ్, రంజిత్, మహేందర్ తదితరులు హాజరయ్యారు.

## రాయికల్ మండలానికి సి.ఎం.ఆర్.ఎఫ్ సహాయం

## -- ఎమ్మెల్సీ ఎల్. రమణ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ




**రాయికల్, మార్చి 28 (ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన ఆరుగురికి, మూటపెల్లి గ్రామానికి చెందిన ఒకరికి మొత్తం రూ.1,80,000 (లక్ష యాభై వేల) విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ జగిత్యాలలోని తన కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బర్కం మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కొండపల్కుల రత్నాకర్ రావు, నాయకులు అనుమల్ల మహేష్, పడాల సత్యం, కిషన్ రావు, రాజేందర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, రఘునాథ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్యానల్ పనితీరుని పరిశీలించిన కేంద్ర సహాయ మంత్రి

### కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ అవకాశం

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్




**జమ్మికుంట, మార్చి28 ( ప్రజాజ్యోతి ):**

కోటి ఇండ్లల్లో సోలార్ వ్యవస్థ ఏర్పాటే మోదీ సర్కార్ లక్ష్యం అని, సోలార్ ప్యానెల్ పై సబ్సిడీతోపాటు 80 శాతం లోన్ సద్వినియోగం చేసుకోవాలని పేదలకు సైతం భారం లేకుండా సోలార్ ను ఏర్పాటు చేసుకునే వీలుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.. మంత్రి తన నివాసంలో జమ్మికుంట కి చెందిన కార్తికేయ సోలార్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటుచేసిన సోలార్ పవర్ పాయింట్ని అధికారులతో కలిసి పరిశీలించారు.. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు వారి వారి నివాసంలో ఉన్న స్థలాన్ని బట్టి సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని వినియోగించుకొని విద్యుత్ ఉత్పత్తి చేసి మళ్లీ ప్రభుత్వానికి అమ్ముతూ ఆదాయం కూడా పొందవచ్చని తెలిపారు..

సోలార్ విద్యుత్ లబ్ధిదారుల కోసం రూ.75 వేల కోట్లకుపైగా నిధులను కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ సోలార్ వ్యవస్థపై పూర్తిస్తాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో కార్తికేయ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ డిస్ట్రిబ్యూటర్ సురేందర్ రెడ్డి, టీజీరెడ్కో అధికారులు, డిస్ట్రిబ్యూటర్ తో పాల్గొన్నారు..

## రామాజీపేటలో తాత్కాలికంగా ఎస్సీ కాలనీ పాఠశాలలోకి గ్రామపంచాయతీ మార్పు

**రాయికల్, మార్చి 28 (ప్రజా జ్యోతి)**




రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం జరిగే వరకు, గ్రామ పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తాత్కాలికంగా ఎస్సీ కాలనీ పాఠశాలకు మార్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించేందుకు ఈ మార్పు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

**మేడిపల్లి మార్చి 28 ప్రజా జ్యోతి**



పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా శనివారం మేడిపెల్లి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూవిద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.

విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయ వాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ గా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



**ఎండపల్లి/,వెల్గటూర్,మార్చి 27, ప్రజా జ్యోతి**

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపనను కనుల పండువగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట లో నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయంలో శనివారం విగ్రహ ప్రతిస్థాపన వేద, మంత్రోచ్ఛరణ మధ్య భక్తుల కోలాహలంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దుల గోపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ దైవ కార్యక్రమంలో తమను భాగ స్వామ్యం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, గ్రామం మొత్తం అత్యంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమం చేసుకోవడం సంతోషమని ఆ తల్లి కరుణ కటాక్షాలతో గ్రామం అభివృద్ధి చెందాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆ తల్లిని వేడుకున్నారు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట గోడిసెల పేట గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్,మండల నాయకులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్ట లక్ష్మణ్ గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ అధ్యక్షులు,గ్రామస్తులు పాల్గొన్నారు,

# ఘనంగా శ్రీ సీతారాముల స్వామి వార్ల శోభ యాత్ర

### రామాజీ పేట గ్రామంలో మంగళ హారతి లతో స్వగతం పలికిన మహిళలు .



**రాయికల్, మార్చి 28 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం లోని రామాజీ పేట గ్రామంలో హనుమాన్ దీక్షలు చేపట్టిన హనుమాన్ దీక్ష స్వాములు పెద్దఎత్తున శ్రీ సితారామ స్వామి, ఆంజనేయులు స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామ పురవీధుల్లో పెద్ద ఎత్తున జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ గ్రామంలో శోభ యాత్ర చేశారు. ఈ శోభయాత్ర లో ప్రతి వార్డులో మహిళలు మంగళహారతులు పూలమాలలు తో కొబ్బరికాయ లు కొట్టుకుంటూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.స్వామి వారి శోభా యాత్రలో హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములు కు పెద్ద ఎత్తున నీళ్ళు పోసుకుంటు చాల మంది భక్తుల వారి వారి ఇంటి ముందరి కి రాగానే స్వాముల అందరికీ కాళ్లకు జలాభిషేకం చేశారు.ఈ శోభా యాత్రలో నలభై ఒక్క రోజు ఇరువై ఒక్క రోజు మరియు పదకొండు రోజుల దీక్షా లు చేపట్టిన స్వాములు పాల్గొన్నారు. ఈ శోభా యాత్రలో జక్కుల గురు మల్లారెడ్డి, ఇద్దం తిరుపతి రెడ్డి, పల్లి కొండ రవి కిరణ్, బ.ంటి, నవీన్, అనంవంల్ల సత్యనారాయణ,మద్రి సురేష్, కుందురు రేవంత్,కటుకం సురేష్ రవేంష్,రాజేందర్,నారాయంణ, కమలాకర్,జగన్, ప్రవీణ్ నాగరాజు.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి

### పదివేల విలువ గల క్రికెట్ కిట్ అందించిన పీసీసీ నాయకులు శైలేందర్ రెడ్డి..



**ఎండపల్లి, మార్చి 28, ప్రజా జ్యోతి** మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ లెవెన్ టీం క్రికెట్ క్రీడాకారులకు పీసీసీ కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, సొంత నిధులతో పదివేల రూపాయలు విలువగల క్రికెట్ కిట్టు అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని అన్నారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించిన పిసిసి కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కి యువకులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రంలో గ్రామస్థులు యువకులు, అభిమానులు పాల్గొన్నారు.

# గౌడ్ అన్నలకు కాటమయ్య కిట్లు





**గొల్లపెల్లి మర్చి 28 ప్రజాజ్యోతి** గొల్లపెల్లి మండల్ శంకర్రావుపేట్ గ్రామంలో కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు

తెలంగాణా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కాటమయ్య కిట్లకు గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు శనివారం రోజున గొల్లపెల్లి మండలంలోని శ్రీరాములపల్లె మల్లన్నపేట్ వెంగాళాపూర్ శంకర్రావుపేట్ గ్రామాల కులస్తులకు కిట్లు పంపిణి చేసిన ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా బీసీ వెల్ఫేర్ జి సునీత మేడం అందజేశారు ఆమె మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం భద్రత కలిపిచ్చిందని తెలిపారు ఇందుకగాను 4 గ్రామాల గౌడ కులస్తుల పెద్దలు మాట్లాడుతు గౌడ కుటుంబలకు రక్షణ కలిపించినందుకు తెలంగాణా ప్రభుత్వంనికి ధన్యవాదములు తెలిపారు కుల సమస్యలపై ప్రభుత్వం స్పందించడం అభినందనియం అని అన్నారు ప్రభుత్వం చర్యపై సంతృప్తి వ్యక్తం చేశారు భవిష్యత్తులో కూడ ప్రజల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ జి సునీత మేడం ధర్మపురి ఎక్సైజ్ ఎస్సై జమీల్ కానిస్టేబుల్ శివ గంగాధర్ నర్సయ్య దుర్గప్రసాద్ ఆయా గ్రామాల సర్పంచ్ లు మేడిపెల్లి రాంరెడ్డి సాల్లూరి శోభన్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షులు ముద్దం లక్ష్మణ్ గౌడ్ గుర్రం మహేష్ గౌడ్ బండారి గంగాధర్ గౌడ్ పొన్నం గంగాధర్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు